# ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

**ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు**

**నేడు 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్**

**నియోజకవర్గంలో 307 పోలింగ్ స్టేషన్లు**

**12 సమస్యాత్మక కేంద్రాల గుర్తింపు**




చండూరు : సిబ్బందికి సూచనలు ఇస్తున్న రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు

చండూరు, నవంబర్ 28 : నేడు జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ దామోదర్ రావు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. స్థానిక డాన్‌బోస్కో కళాశాల ప్రాంగణంలో సిబందికి ఎన్నికల సామగ్రిని బుధవారం పంపిణీచేశారు. పటిష్ట బందోబస్తు మధ్య ప్రోసిడింగ్ అధికారులకు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను పోలింగ్ స్టేషన్ల వారీగా అందింజేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో చండూరు 41, నాంపల్లి 46, మునుగోడు 44, మర్రిగూడ 33, గట్టుప్పల్ 17, నారాయణపురం 54, చౌటుప్పల్ 72 మొత్తం 307 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 2,52,648 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం 30 మంది సెక్టోరియల్ అధికారులు, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక ప్రోసిడింగ్ అధికారితో పాటు ముగ్గురు ఎన్నికల అధికాలతో పాటు ఇద్దరు పోలీసులు విధులు నిర్వహించనున్నారు , సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన 112 పోలింగ్ స్టేషన్లలో మరో ఇద్దరు అదనపు పోలీసులతో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నియోజకవర్గాన్ని 30 రూట్లుగా విభజించి ఒక్కోరూటుకు 2 సెక్టార్ అధికారులను నియమించామన్నారు . ఎన్నికల్లో 307 మంది పోలింగ్ అధికారులు, 307 మంది అదనపు పోలింగ్ అధికారులు, 614 మంది ఓపీఓలు వీరితోపాటు 71 మంది అధికారులు సూక్ష్మ పరిశీలకులుగా విధులు నిర్వహించనున్నారు. 55 సమస్యాత్మక కేంద్రాలలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 1000 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. వీరితోపాటు 700 మంది పారామిలటరీ పోలీసులు విధులు నిర్వహించనున్నారు. 2 డీఎస్పీలు,6 మంది సీఐ లు 10 మంది, ఎస్ఐ లు శాంతిభద్రతలు పర్యవేక్షనున్నట్లు వారు తెలిపారు.

## నాంపల్లిలో

నాంపల్లి :మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 32 గ్రామ పంచాయతీలగాను 46 పోలింగ్ బూతులు ఉన్నాయి. ఇందులో 7 సమస్యాత్మక పోలింగ్ బూతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పోలింగ్ నిర్వహణ కోసం 184 మందిని అధికారులను ఏర్పాటు చేసినట్లు ఆర్ఐ దయాకర్ రెడ్డి తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా మంచి నీరు, వీల్స్ చైర్లను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా లోకల్ పోలీస్ సిబ్బంది కాకుండా 81 మంది పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు లచ్చిరెడ్డి తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

మునుగోడు : అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏ ర్పాట్లు పూర్తి చేసింది. చండూరులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. పోలింగ్ గురువారం ఉదయం 7 నుంచి సాయ oత్రం 6గంటల వరకు జరగనుంది.ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ నుంచి చల్ల మల కృష్ణారెడ్డి బరిలో నిలిచారు.మండలంలో 44 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓట ర్లు 38,921 పురుషులు19,21 మహిళలు19,399 మంది తమ ఓటు హక్కును వినియోగి చుకొనున్నారు.11సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలన్నింటినీ నల్లగొండ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు.



చండూరు: డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న సిబ్బంది



మునుగోడు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అధికారులు



నల్లగొండ: పోలింగ్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ అపూర్వరావు

# పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి
- ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ విజయ్ సింగ్, ఎస్పీ అపూర్వ రావు

నల్లగొండ, నవంబర్ 29: ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించేకోనేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ అపూర్వ రావు అన్నారు. నల్లగొండ ఎన్‌జీ కళాశాల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కేంద్రం ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ విజయ్ సింగ్ మీనాతో కలిసి పోలీస్ సిబ్బంది, పారా మిలటరీ బలగాలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే వారు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నందున 5 గురు కంటే ఎక్కువ తిరగరాదని అన్నారు. కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు విజయ్ సింగ్ మీనా మాట్లాడుతూ ఎన్నికల బందోబస్తులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పని చేయాలని కోరారు. డిస్ట్రిబ్యుషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించి, సాయంత్రం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించే వరకు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్ల వద్దన్నారు.



హాజరైన పోలీస్ అధికారులు

## నేడు వేతనంతో కూడిన సెలవు

భువనగిరి కలెక్టరేట్ : అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని గురువారం వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు నల్లగొండ ఉపకార్మిక కమిషనర్ ఎం.రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మిక శాఖ జారీ చేసిన జీఓ ఆర్‌టీ నంబర్ 594, కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా పరిధిలోని కర్మాగారాలు, దుకాణాలు, వాణిజ్య సంస్థల్లో పనిచేయు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ ఓటు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.

# వైభవంగా యాదగిరీశుడి తిరుకల్యాణం

**అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్న భక్తులు**

యాదగిరిగుట్ట, నవంబర్ 29 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. గంటన్నర పాటు అర్చక బృందం శాస్త్రోక్తంగా జరిపారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శ ఆళ్వారులను కొలుసూ హోమం జరిపారు. స్వామి, అమ్మవార్లను దివ్యమనోహరంగా ముస్తాబు చేసి గజవాహనంపై వేంచేపు చేసి వెలుపలి ప్రాకార మండపంలో ఊరేగించారు. అనంతరం లక్ష్మీసమేతుడైన కల్యాణమూర్తులను ముస్తాబు చేసి భక్తులకు అభిముఖంగా అధిష్టించి కల్యాణతతును జరిపారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామివారికి నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసి సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్‌సేవ వైభవంగా జరిపారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అనుబంధ రామలింగేశ్వరాలయంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కొండకింద వ్రత మండపంలో దంపతులు పాల్గొన్నారు. సుమారు 13వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖజానాకు రూ.20,10,595 ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ ఎన్.గీత, అనువంశికధర్మకర్త బి.నరసింహమూర్తి తెలిపారు.



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, Tirumalagiri బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని **శ్రీ/శ్రీమతి గొడిశాల సోమలక్ష్మి, భర్త: శ్రీనివాస్ గారికి** ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు భాద్యులు కారు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రార్ నల్లగొండ, సబ్ రిజిస్ట్రార్ సూర్యాపేట వారి జ్యూరిసడిక్షన్‌లోను తిరుమలగిరి మున్సిపల్ హద్దులలోగల అనంతారం రెవిన్యూ గ్రామ శివారులోగల ఇ.నెం. 4–30 గల విస్తీర్ణం: 74.67 చ.గజములు సరియగు 62.44 చ.మీ.లు ఖాళీస్థలములో నిర్మించిన ఇల్లు కట్టుబడి విస్తీర్ణం: 216.00 చ.అ.లు గ్రౌండుఫ్లోరు ఆర్.సి.సి. వయస్సు 20 సం||లు గల ఇల్లు రెసిడెన్షియల్ ఏరియాలో యుండి ఈ దిగువ హద్దులు కలిగియున్నవి. హద్దులు: ఉత్తరం: గొడిశాల మల్లేష్‌గారి ఇల్లు, దక్షిణం: 18 అడుగుల బజార్, తూర్పు: 16 అడుగుల బజార్, పడమర: దేశగాని యాదగిరి గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117